# మొక్కజొన్న రైతుకు దిక్కేది?



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 04 మే, 2026 | పేజీలు :04


## నిర్దేశిత లక్ష్యాలతో అభివృద్ధి పనులు వేగవంతం

### రూ.163 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
### ప్రజా పాలన మెరుగుపరచడమే లక్ష్యం : ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాజీపేట 63వ డివిజన్ పరిధిలో సుమారు రూ.163 లక్షల వ్యయంతో చేపట్టిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులను ఆలస్యం చేయకుండా సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారులకు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు.గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి డివిజన్‌లో గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.గత పాలనలో కేవలం శంకుస్థాపనలకే పరిమితమై, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నప్పటికీ ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు.అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా లోపాలు లేదా అన్యాయం జరిగితే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి కాజీపేటను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి నూతన రూపంలో తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## వ్యాపార వర్గాలకు అండగా ఉంటాం



### నటరాజ జ్యువెల్లర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి పట్టణంలో పారిశ్రామిక రంగంలో వ్యాపారస్తులకు అన్ని విధాలా అండగా ఉంటామని, అభివృద్ధి చెందుతున్న పట్టణానికి అనుగుణంగా వ్యాపార సముదాయాలు రావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గుగ్గిళ్ళ నాగేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన నటరాజ జ్యువెల్లర్స్ బంగారు నగల షాపును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి పట్టణం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి చెందుతున్న పట్టణములో ప్రజలకు కావలసిన అన్ని రకాల సముదాయాలు రావాలని అన్నారు. నూతనంగా జ్యువెలర్స్ రావడం అభినందనీయమని ఈ సందర్భంగా జ్యువెలర్స్ షాప్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి బొకేను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, షాపు యాజమాని గుగ్గిళ్ళ నాగేశ్వరరావు, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు మట్టివాడ సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాభివృద్ధే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే నాయిని



వివరాలు మెయిన్‌లో...

# రైతన్నల కష్టాలకు ఎండ్ ఎక్కడ?

### అకాల వర్షంతో పనికర గుట్టలో మొక్కజొన్న రైతుల దుస్థితి





**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గుట్ట వద్ద మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం సాయంత్రం అకాల వర్షాలు కురవడంతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులకు, కాంటాల(తూకం) ఆలస్యం మరింత భారంగా మారింది. పంటను కోసి బస్తాల్లో నింపి వారం రోజులు గడిచినా కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చెబుతున్న వివరాల ప్రకారం ప్రతి బస్తాకు కనీసం రూ.11 చొప్పున అదనపు ఖర్చు పెట్టి గన్ని బస్తాలు స్వయంగా కొనుగోలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఒక ఎకరానికి సుమారు 45 బస్తాలు నింపినప్పటికి, మార్కెట్ యార్డులో కాంటాలు వేయకపోవడంతో పంట తగిసిపోతుందని, నాణ్యత తగ్గిపోతుందని వాపోతున్నారు. పనికర గ్రామానికి చెందిన రైతులు రామసహాయం సుధాకర్‌రెడ్డి, బండారు ధనుంజయ్ మాట్లాడుతూ వారం రోజులుగా బస్తాలు సిద్దంగా ఉంచినా అధికారులు పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట తడిసి ముద్దవుతోంది. ఇలాగే కొనసాగితే మా కష్టం అంతా వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా రైతులు ఆరోపిస్తున్నట్లుగా, నెక్కొండ సొసైటీ, మార్కెట్ యార్డు చైర్మన్‌ల మధ్య ఆధిపత్య పోరు కారణంగా కొనుగోలు ప్రక్రియ నిలిచిపోయిందని, కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ తగాదాల్లో రైతులే బలైపోతున్నారని మండిపడ్డారు. ప్రశ్నల మోత...ప్రభుత్వ బాధ్యత ఎక్కడ?రైతులు పలు కీలక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కాంటాలు వేయడంతో ఈ స్థాయి ఆలస్యం ఎందుకు? అకాల వర్షాల సమయంలో రైతులను రక్షించాల్సిన బాధ్యత ఎవరిది? బస్తాలు కొనుగోలు చేసి, పంటను నిల్వ ఉంచిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదా?

**తక్షణ చర్యలు తీసుకోవాలి**

రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పంట పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రైతన్న గోస వినిపించేది ఎవరికి? అకాల వర్షం ఒకవైపు..అధికారుల నిర్లక్ష్యం మరోవైపు..ఈ రెండింటి మధ్య చిక్కుకొని పనికర గుట్ట వద్ద రైతులు విలవిల నలిగిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతన్నలకు న్యాయం చేస్తుందా? లేక కష్టానికి కన్నీరు మాత్రమే మిగులుతుందా? అనేది ప్రశ్నగా మిగిలింది.

# విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

ప్రజాపక్షం/వర్ధన్నపేట :వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని బండౌతాపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ, శివాలయం గజస్తంభం ప్రతిష్ఠాపన పెద్దమ్మ తల్లి దుర్గా మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజుకు స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు సంప్రదాయబద్ధంగా పూలదండలు, తాళపత్రాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు,



వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో సాగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు బలాన్నిస్తాయని, సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సంస్కృతి వారసత్వాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి గ్రామ అభివృద్ధికి ప్రతిబింబమని, భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల కేంద్రంలో కాకులమర్రి పుట్టినరోజు వేడుకలు

ప్రజాపక్షం/మంగపేట :ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలను మంగపేట మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నూనె లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తాటి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అధ్యక్షులుగా చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు పేద బడుగు బలహీన వర్గాలకు తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఒక గొప్ప మహనీయుడని జిల్లాలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్న అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి వారి సమస్యను పరిష్కరించి వారు వెన్నంటే ఉండే ఒక మంచి మనసున్న మహా నాయకుడు, కాకులమర్రి లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాటినుండి ములుగు జిల్లాలో అనేక మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సైనికులను తయారు చేస్తూ కంటికి రెప్పలాగా కాపాడుతూ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు సాగుతున్న ఒక గొప్ప మానవతావాది అని వారు మరిన్ని పదవులు అధిరోహించాలి అని కోరుకుంటూ కాకులమర్రి లక్ష్మణ్ బాబు, పూర్తి ఆరోగ్యవంతంగా ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో అత్యున్నత స్థాయికి ఇంకా ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ అన్నారు. మంగపేట తెలంగాణ సెంటర్లో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం కస్తూరిబా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ అన్నదానం కోసం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొమరం ధనలక్ష్మి, కాటారి సుగుణ, చిట్టిమల్ల సమ్మయ్య, కాడబోయిన నరేందర్, కోరం సంతోష్, చిలకమర్రి రాజేందర్, పప్పు వెంకట్ రెడ్డి, సిద్ధంశెట్టి, లక్ష్మణరావు, ఎండి కుర్బాన్ అలీ, శ్రీనివాస చారి, దంతనపల్లి నరేందర్, యలవర్తి శ్రీనివాసరావు, తుక్కాని శ్రీనివాస్, నూతన కంటి ముకుందం పూజారి శ్రీను, పిల్లలమర్రి వేణు, నిమ్మగడ్డ ప్రవీణ్, మంచాల నాగేంద్ర, ఘట్టొ పబ్బోజు, సత్యనారాయణ చారి, గూడా ఎల్లారెడ్డి, పగడాల వెంకట్ రెడ్డి, డీసన్ నరసింహా రావు, గుడిసేవ నాగేశ్వర రావు, నాగేష్, సాయి, మురళి, సందీప్, సన్నీ, సంతోష్, ప్రశాంత్, అభిలాష్, వాసం మూర్తి, ఉదయ్, గాజుల శ్రీనివాస్, కళావతి పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు చుక్కా సత్తయ్య

ప్రజాపక్షం/జనగామ:సామాజిక విప్లవకారుడు చుక్కా సత్తయ్య అని ప్రభుత్వ విప్ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఒగ్గు సామ్రాట్, కేంద్ర పురస్కార గ్రహీత చుక్కా సత్తయ్య విగ్రహానికి జనగామలోని కళ్లెం రోడ్డులో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య, పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తన ఒగ్గు కథ ద్వారా సమాజాన్ని తట్టిలేపిన వ్యక్తి సత్తయ్య అన్నారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి మల్లన్న, ఎల్లమ్మ తల్లి పురాతన కథల్ని తన వాగ్ధాటితో ప్రజల్ని మంత్రముగ్ధుల్ని చేసే విధంగా వినిపించేవారన్నారు. తెలుగు బాషలోనే కాకుండా వివిధ భాషలకు చెందిన వారిని సైతం ఆకట్టుకున్న వ్యక్తి చుక్కా సత్తయ్య అన్నారు. నలుగురు రాష్ట్రపతులతో అవార్డులు తీసుకున్న గొప్ప వ్యక్తి సత్తయ్య అన్నారు. ఆయన ఒక విధంగా సామాజిక విప్లవకారుడన్నారు. ఆయన విగ్రహాన్ని జనగామలోనే కాకుండా ట్యాంక్ బండ్‌పైనా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కదకంచి బాలమణి శ్రీనివాస్, విమలక్క, బిసి సంఘాల ఛైర్మన్ చేవెళ్లి సంపత్, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం, బాల్దె మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్ సిని ప్రారంభించిన వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ వడ్డేపల్లి 60వ డివిజన్ లో 1 కోటి 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వడ్డేపల్లి ప్రాంతంలో ఈ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. సాధారణ వైద్య సేవలతో పాటు తల్లిశిశు సంరక్షణ, టీకాలు, నిర్ధారణ పరీక్షలు వంటి సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి వార్డులో అవసరమైన ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్య



తరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కేంద్రంలో అందించే సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని, ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని కోరారు. ప్రజలకు ఎలాంటి వైద్య సమస్యలు ఉన్నా సమీపంలోని ఈ కేంద్రాన్ని ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, డిఎమ్ హెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రైతు మేళాకు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న మెగా రైతు మేళా ఏర్పాట్లు సమన్వయంతో, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.ఆదివారం హనుమకొండ కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులతో మెగా రైతు మేళా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులకు ఉపయోగపడేలా ఈ మేళాను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణలో ఉత్తమ విధానాలు పరిచయం చేసే విధంగా స్టాళ్లను సమగ్రంగా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమానికి తగిన విధంగా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రవాణా, భద్రత తదితర అన్ని సదు



పాయాలు సమృద్ధిగా కల్పించాలని పేర్కొన్నారు.వ్యవసాయ, రోడ్లు & భవనాలు, విద్యుత్, పోలీస్, మునిసిపల్, మెప్మా తదితర శాఖల మధ్య సమన్వయం పెంచి, ప్రతి అంశాన్ని ముందుగానే ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ జరగాలని సూచించారు.రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.మెగా రైతు మేళాను సమష్టిగా విజయవంతం చేసి, రైతులకు ఉపయోగకరమైన వేదికగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, అదనపు కలెక్టర్ రవి, ఆదనపు డిసిపి ప్రభాకర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, డీఆర్‌డీఓ మేన శ్రీను తదితర అధికారులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా సిద్దారెడ్డి నియామకం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీగా బచ్చన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం సిద్దారెడ్డి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు, వేం నరేందర్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి నారాయణ, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాల్ రెడ్డి**

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన నూకల బాల్‌రెడ్డిని కాంగ్రెస్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎదగడం ఆయన కష్టానికి దక్కిన గౌరవమని, ఈ పదవితో ఆయనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య, మండల అధ్యక్షులు ఇస్మాయిల్, భాగ్యలక్ష్మి, జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మాజీ జెడ్‌పిటిసి బేబి శ్రీనివాస్

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాజీ జెడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ ఎన్నికవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్యాంప్ ఆఫీస్‌లో కడియం శ్రీహరిని కలిసి తన ఎన్నికకు సహకరించినందుకు ఆయనకు, ఎంపీ కడియం కావ్యకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ పెద్ది

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాము యాకస్వామి శోభ దంపతుల కుమారుడు సోమశేఖర్ వైష్ణవి ఎంగేజ్‌మెంట్ జిల్లా కేంద్రంలోని కెమిస్ట్రీ భవన్‌లో జరుగగా ఆ వేడుకలలో దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట వార్డు సభ్యులు చిలుకూరి నరసయ్య, పద్మశాలి కుల పెద్ద మనుషులు పాపయ్య, నారాయణ, అశోక్, వెంకన్న, నాగయ్య, తదితరులున్నారు.

## కాంగ్రెస్ జిల్లా కమిటీలో మండలంలోని పలువురికి చోటు

ప్రజాపక్షం/దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో డీసీసీ ఉపాధ్యక్షునిగా మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఉప్పల సురేష్ బాబు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తోటకూరి పాండు కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మండలంలోని కామారెడ్డి గూడానికి చెందిన ఆవుల సురంజన్ రెడ్డి, షబ్బీర్‌లను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వారు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతికి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ట్యాక్సీ డ్రైవర్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్

ప్రజాపక్షం/కొడకండ్ల: ట్యాక్సీ డ్రైవర్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ షబ్బీర్ ఎన్నికయ్యారు. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సత్యజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కొడకండ్లకు చెందిన వీరు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి గత కొన్ని సంవత్సరాలుగా ఐఎన్‌టియూసీలో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరిని గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన పెద్దలు ఆర్‌డి చంద్రశేఖర్, నాగన్న గౌడ్, మల్లేష్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ నుండి పలువురి సస్పెన్షన్

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన నాగపూరి రాంబాబు, గొల్లపల్లి సదా శ్రీనులను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి వ్యతిరేకంగా, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందూరు రామచంద్ర రెడ్డి, బైరు యాకయ్య, రమేష్, సుధాకర్, స్వామి, సంజీవ రెడ్డి, సాంబరాజు, వెంకన్న, పాల్గొన్నారు.

## ఘనంగా ములుగు బిఆర్ఎస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక విశ్లేషకులు కుమార్ పాద్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల లక్ష్మీ నరసింహారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోరిక పోమా నాయక్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ సెక్రటరీ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మచ్చలేని మనిషిగా ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా, ఆపద ఉన్నచోట దేవుడు వలే ప్రత్యక్షమై ఎన్నో కుటుంబాలను ఆదుకున్న వ్యక్తిగా, శక్తిగా ఉంటూ వీరు ఆయురారోగ్యాలతో, అష్టశ్వైర్యాలతోఆహ్లాదకరమైన జీవితాన్ని గడపాలని రానున్న కాలంలో ములుగు ప్రజలకు వీరి సేవలు అవసరమని ఆ దిశగా వారి ప్రయాణం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముంజల బిక్షపతి, పోరిక కిషోర్, నవీన్, అజ్మీరా వినోద్, ముకుందం, రాజు, బొంద్యాలు యాదవ్, అశోక్ బాబు, తరుణ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచుల హర్షం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సిఆర్ఆర్ ( ఎస్సీ కంపోనెంట్)కింద కాళేశ్వరం, పల్గుల గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు మెట్ పల్లి, మద్దులపల్లి గ్రామపంచాయతీలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, పల్గుల సర్పంచ్ గారె విజయలక్ష్మి, మెట్ పల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి, సంజీవరెడ్డి, మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరితలు వేర్వేరు ప్రకటనలో మంత్రి శ్రీధర్ బాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మే 10న ప్రధాని మోడీ బహిరంగ సభ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మూడవ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ మే 10, 2026న తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు ప్రాంతంలో ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గోడలపై రాతల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోడీ ఈ పర్యటనలో దాదాపు రూ.7823 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఇందులో కాజీపేట...విజయవాడ మూడవ రైల్వే లైన్, జాతీయ రహదారి ప్రాజెక్టులు, ఏఐఐఎంఎస్ బిబినగర్, మల్లపూర్, పెట్రోలియం టెర్మినల్, జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్ వరంగల్‌లో పిఎం మిత్ర టెక్స్‌టైల్స్ పార్క్ నిమ్స్ అభివృద్ధి, హాఫిజ్ మిత్ర టెక్స్‌టైల్ పార్క్ నిమ్స్ అభివృద్ధి, హాఫిజ్ పేట్, జోగులాంబ రైల్వే స్టేషన్ల అభివృద్ధి, వీటితో పాటు భవిష్యతుల్లో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్‌పోర్టుల పనులు కూడా పూర్తి కానున్నాయని గంట రవికుమార్ తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి బిజెపి జిల్లా నాయకత్వం వివిధ మండలాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం చేయాలిఆర్యవైశ్య సంఘం హిందూ ధర్మ సమ్మేళనం అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ గుప్త పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం కల్యాణవేదికలో హిందూ ధర్మ సమ్మేళనం ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు( మంగళవారం) సాయంత్రం 5గంటలకు నర్సంపేట పట్టణంలోని రెడ్డిఫంక్షన్‌హాల్‌లో హిందూ ధర్మ సమ్మేళనం విజయోత్సవ సభకు కుల బాంధవులు కుటుంబ సమేతంగా పిల్లలు, పెద్దలు, మహిళలు చైతన్యవంతులు అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల ఆశీ ప్రసంగికులు మహదేవ్ పీఠాధిపతులు శ్రీ శ్రీ మహదేవ్ గురూజీ, వక్తలు కాచం రమేష్, జర్నలిస్టు ఆర్ వాయిస్ ఫౌండర్ నవతలు హిందూ ధర్మ సమ్మేళనం పూర్తి ముఖ్య అంశాలు ప్రసంగించడం జరుగుతుదన్నారు. గోపూజ, తులసి మాల పూజలలో పాల్గొని అన్ని కులాల వారు హిందువులుగా ఏకమై ప్రపంచవ్యాప్తంగా మన భారత దేశ హిందూ ధర్మాన్ని చేయి చేయి కలుపుతూ ముక్తకంఠ ధర్మశాస్త్ర పిలుపుతో కాపాడుతూ విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మోతే సమ్మిరెడ్డి, మేడవరపు కమలాకర్ రావు, వేములపల్లి సుబ్బారావు, పబ్బ రమేష్, తోట బాల భాస్కర్ గుప్తా, సైఫా సురేష్, దొడ్డ రవీందర్, చకిలం కృష్ణమూర్తి, వజినపెల్లి లక్ష్మయ్య, శింగిరికొండ రామ్ రాజ్, వేముల రాజు, రాయపూడి హరికృష్ణ, చకిలం శ్రీకాంత్, మల్యాల వినయ్, పెద్ది సాంబశివుడు, రామకృష్ణ అనుగం రామకృష్ణ పబ్బ సుదర్శన్, శ్రీరాం కిరణ్, మల్యాల ప్రవీణ్, ఎన్‌వి కృష్ణారావు, బుస ప్రసాద్, బెలిదే సత్యనారాయణ, ఆకుల ప్రభాకర్, దోమకుంట్ల ప్రకాష్, ఇరుకుల మాధవ్, మాధవశెట్టి సాంబయ్య, శ్రీరాం కృష్ణమూర్తి, మంచినీళ్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు



**ప్రజాపక్షం/హనుమకొండ :** కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషను అమలు చేయలేదని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. హన్మకొండలో ఈ నెల 6న నిర్వహించే రైతు సభపోస్టర్లను మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తో కలిసి ఆవిష్కరించారు. కాంగ్రెస్ 2022 మే 6న ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాహుల్ గాంధీ ద్వారా అమలు కాని హామీలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలలో 2 ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. తెలంగాణ కోసం పోరాడిన బీఆర్ఎస్ పార్టీ నేడు రైతుల తరపున పోరాడుతోందన్నారు. కేటీఆర్ ఈ రైతు సదస్సుకు హాజరవుతారని తెలిపారు. కేసీఆర్ రైతులకు అన్ని చేశారని, కేసీఆర్ రూ.10 వేలంటే రూ.12 వేలని రేవంత్ రెడ్డి అన్నారని విమర్శించారు. మూడు సార్లు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతు వేదికలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతు ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారని తెలిపారు. రైతులు తమ సమస్యలను సదస్సు దృష్టికి తీసుకువస్తారని అన్నారు. మరో రెండు ఏళ్లలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని పేర్కొన్నారు. మంచి పని చేయకుండా మేళాలు పెట్టడం సరైంది కాదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, పోటీ సదస్సులు పెట్టడం ద్వారా డైవర్షన్ పాలిటిక్స్ చేయవద్దని సూచించారు.మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ పోరాడిందన్నారు. రైతులకు న్యాయం చేసిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతుల పంటలను ప్రభుత్వం 20 శాతం కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ రైతు మేళా కాదని, అది బ్యాండు మేళం అని విమర్శించారు. ప్రజాపాలన ప్రగతి నివేదికలు అంటున్నా రెండు ఏళ్లలో ఏమీ చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయరని అన్నారు. రైతులు సదస్సును పిలుపునిచ్చారు. జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగగా మార్చారని అన్నారు. ఎరువులు, విత్తనాలు, సాగునీరు, తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో సాగు పండుగలా ఉంటే, ప్రస్తుతం సాగు దండగగా మారిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. యూరియాను అందించలేని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు సవాలు విసురుతూ, ఉమ్మడి జిల్లాలోని ఏ గ్రామానికైనా వెళ్లి హామీలపై చర్చిద్దామని అన్నారు.

## 41 ఏళ్ల తర్వాత మరల కలిసిన 1984....85 పదవ తరగతి బ్యాచ్



**ప్రజాపక్షం/నెక్కొండ:**దాదాను పాలుగు దశాబ్దాల అనంతరం పాఠశాల జ్ఞాపకాలను తిరిగి మదిలో నింపుకుంటూ 1984...95 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు నాలుగవ సారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాత స్నేహాలు మరల పునర్జీవం పొందగా నవ్వులు..సంతోషాలు నిండిన క్షణాలు అందరినీ ఆనందంలో ముంచెత్తాయి. సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు మహమ్మద్ ఖలీల్, బొల్ల రవి, పాలకుర్తి వెంకటేశ్వర్లు, పుట్టపాక అరుణ, బొబ్బల యాకోబు రెడ్డి, దొరగాని యాకయ్య, మహమ్మద్ యాకూబ్, జైసింగ్, రాపాక రమేష్, ఎస్కే పర్జన, తిరుపతమ్మ, రాధా రాణి, చాగంటి వెంకటయ్య, నంగునూరి కృష్ణమూర్తి, నాగవైన యాకయ్య, గరికపాటి రాంగోపాల్, యాదిరెడ్డి, తదితరులు తమ విద్యార్థి దశలోని అనుభవాలు, గురువుల జ్ఞాపకాలు , ఆ కాలంలోని మధుర స్మృతులను పరస్పరం పంచుకున్నారు. చాలా కాలం తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా కొంత మంది తమ జీవిత ప్రయాణంలో సాధించిన విజయాలను పంచుకోగా, మరికొందరు సామాజిక సేవ కార్యక్రమాలపై తమ సంకల్పాన్ని వెల్లడించారు. పూర్వ విద్యార్థుల మధ్య ఐక్యత, స్నేహబంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సమ్మేళనాలను మరింత విస్రృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం స్నేహం, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## గ్రామ దేవత(బొడ్రాయి) పూజలో నేతలు



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం రామన్నకుంట తండాలో నిర్వహిస్తున్న గ్రామదేవత(బొడ్రాయి) ప్రతిష్టాపన పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం గ్రామ దేవత ఆశీస్సులు ఎంతో అవసరమని నేతలు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దంపతులు గుగులోత్ రేణుక వీరన్న, ఉప సర్పంచ్ పూల్య వనం యకాంతం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్, మాజీ సర్పంచ్ రవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం సందర్భంగా తండా వాసులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## నేటి నుంచి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు

ప్రజాపక్షం/నర్సాపూర్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 4 నుంచి 9 తేదీ వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి దీపిక ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రైతు వారోత్సవాల్లో భాగంగా 6 రోజులపాటు నేల ఆరోగ్య రక్షణ, సమతుల ఎరువుల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంట రుణాలు, సౌర విద్యుత్ కేంద్రాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొదటి రోజు సోమవారం 9 గంటలకు రైతు వేదికలలో నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగంపై, పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/పాపన్నపేట:మద్యానికి బానిసై మనస్తాపంతో క్రిమిసంహారక మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్‌పేట లో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన శ్రీరాం సాయిలు(48) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం భార్య అనారోగ్యంతో మృతి చెందగా అప్పటి నుంచి మద్యానికి బానిసగా మారాడు. రెండు రోజుల క్రితం చుట్టాల ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.ఆదివారం తన వ్యవసాయ పొలంలో క్రిమిసంహారక మందు సేవించి వాంతులు చేసుకుంటూ కింద పడి ఉండగా అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి కొడుకు సాయిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## బెజ్జంకి నూతన ఎస్ఐగా తోట తిరుపతి

ప్రజాపక్షం/బెజ్జంకి: బెజ్జంకి మండల నూతన ఎస్ఐగా తోట తిరుపతి ఆదివారం భాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం ఇక్కడ పని చేసిన బోయిని సౌజన్య వీఆర్ సిద్దిపేటకు వెళ్ళగా కామారెడ్డి జిల్లాలో వీఆర్‌గా విధులు విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు.

## రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లన్నపేట గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి మల్లారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిద్దంకి లక్ష్మి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ శిల్పిగా ఆయన సేవలు చిరస్మరణీయం రాజ్యాంగం కాగితంపై కనిపించే గీత కాదు ఆచరణలో కనిపించే ఓ మహాశక్తి రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు.ఆయన భారతదేశానికి అందించిన సేవలు అపారమైనవని దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టి సామానత్వంతో ముందుకు వెళ్లాలని కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అంబేద్కర్ వాదులు వార్డు సభ్యులు సాంగేమ్ కళ్యాణ్, ఐతర వేణి మధు, చెన్నాడి కృష్ణారావు, కాడబండ వెంకన్న, గాజం గంగయ్య,శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,సీపెల్లి పోశయ్య,జేరిపోతుల పోశయ్య, జేరిపోతుల సంతోష్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందిచాలి

### మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్



ప్రజాపక్షం/బెజ్జంకి:పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందజేసి ఆర్థిక పరంగా ఆదుకోవాలని మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదావశాత్తు దగ్దమైన మొక్కజొన్న పంటను బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి భాధిత రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి మంటల్లో కాలిపోవడం భాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షనమే నష్ట పోయిన పంటకు అంచనవేసి రైతులకు నష్ట పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు.వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న పంట రైతులను పరామర్శించిన ఏఎంసి చైర్మెన్



ప్రజాపక్షం/బెజ్జంకి:మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదావశాత్తు మొక్కజొన్న పంట దగ్దమైన సందర్భంగా ఆదివారం ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ భాధిత రైతులను పరామర్శించి సంఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పంట నష్ట పరిహారం అందించేదుకు కృషి చేస్తానని రైతు'కర్,సంతోష్ తదితరులున్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మ ండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొద్దు రవి తండ్రి బొద్దు రాజలింగం ఇటీవల మృతిచెందగా ఆ దివారం శివ్వంపేటలో దశదినకర్మ కార్య క్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రెస్‌క్లబ్ అధ్యక్షు డు రవితో పాటు కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంతకుముందు రాజలింగం చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చ ంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదాగౌడ్, సర్పంచ్ బేగరి న ర్సయ్య, ఉపసర్పంచ్ వెంకటేష్, రాజేందర్‌నాయక్, శ్రీశైలంయాదవ్, కరీంనగర్ రీజన ల్ మేనేజర్ బొద్దు రాజు, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/కన్నాయిగూడెం :మండలంలోని ఆదివారం ముప్పనపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుతూ కేక్ కట్ చేస్తూ పుట్టినరోజు వేడుకలు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజా సూర్య

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:మండలంలోని ఆదివారం ముప్పనపల్లి గ్రామానికి చెందిన అబ్బు సతీష్ గౌతమిల కుమార్తె అర్పిత. యశ్వంత్. మరియు కన్నాయిగూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరగట్ల మనోజ్, మానస ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులు నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో చల్లగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సర్పంచ్ జాడి రాంబాబు, రాజన్నపేట సర్పంచ్ పొడెం నర్సింగరావు, ముప్పనపల్లి ఉప సర్పంచ్ చీదరి సుమన్, జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్ అందజేత



ప్రజాపక్షం/కన్నాయిగూడెం: మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారులకు ఆదివారం క్రికెట్ కిట్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఈ సందర్భంగా కుంజా సూర్య మాట్లాడుతూ, యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని యువతలో ఉన్న అపార శక్తి, ప్రతిభ సరైన దిశలో వెలుగొందాలంటే క్రీడాస్ఫూర్తి అత్యంత కీలకమని క్రీడల ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, ఐక్యత, పట్టుదల వస్తుందని, యువతలోని ప్రతిభ వెలుగులోకి వస్తుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు బలమైన ఆధారమని యువతకు ప్రోత్సాహంగా క్రికెట్ కిట్టును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జీ మరియు సర్పంచ్ జాడి రాంబాబు, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హేమచలంలో దైత అమ్మవారికి అభిషేకం



ప్రజాపక్షం/మంగపేట :మండలంలో వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం మల్లూరు ఏప్రిల్ 27 నుండి మే 6 వరకు జరుగు బ్రహ్మోత్సవాల్లో బాగంగా 7 రోజు ఆదివారం చతుస్థానార్చన ఉదయం 9గంటలకు దైత అమ్మవారికి అభిషేకం స్నపనం నిర్వహించిన భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు అమరవాది మారళీ కృష్ణమా చార్యుల బృందం సాయంత్రం 6 గంటలకు (వేదాశీర్వచనం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం గారి సురేష్ కమిటీ సభ్యులు మాజీ చైర్మెన్ పూజారి సమ్మయ్య, దేవస్థానం అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.